# దొరగారి మనసు

తొత్తడి గణపతిరావు

దూరాన ఎక్కడో తీతువు పిట్ట అరిచింది.

కెవ్వుమన్నాడు లచ్చి చంకలో నిద్రపోతున్న మూడేళ్ళ సింగడు. ఇంతలోనే దగ్గరగా గుడ్లగూబ కూత... సింగడితోపాటు మరో ఇద్దరు పిల్లలుకూడా రాగమందుకొన్నారు.

మసక వెన్నెల- జుట్టు విరబోసుకున్న దయ్యాల్లా చెట్లు... దయ్యాల గుసగుసల్లా దూరంగా వినిస్తున్న కీచురాళ్ళ రొద.

'యింక రేతిరి పెయానం సెయ్యిలేం గుంటలు జడుసుకొంతన్నారు. ఈ రేతిరికిక్క డెక్కడైనా బస చేసి తెల్లారగట్ల బయలెల్లుదాం..." అన్న లచ్చి మాటకు చంకల్లో పిల్లల నెత్తుకున్న ఆడోల్లంతా సైకొట్టి నిలబడిపోయారు.

'ఆగిపోడమే మంచిది. ముందు ముందు తోవ మరీ అడివి... ఎలుగ్గొడ్డులు తెగ తిరుగుతుంటయ్. మరొక్క కోసెడుతోవెలితే రాంపురమొత్తాది. అక్కడాగిపోదామన్నాడు' గుంపులోని పెద్ద సాంబయ్యి. సాంబయ్యికు దగ్గిర దగ్గిర ఎనభై ఏల్నుంటాయ్.

ఎక్కడ బససేత్తారన్నా ఎవుడి దగ్గరయినా రూపాయి డబ్బులున్నాయా? సారెడు బియ్యం గింజలున్నాయా? తిరనాల్లలో బొమ్మలు గాజులు తిరగబడి కొనీసినారు... యిప్పుడెక్కడైనా బస చేత్తే అయ్యే తినాల' కడుపులో ఎలకలు పరిగెడుతుంటే తట్టుకోలేక అన్నాడు రాగాలుగాడు.

'అదీ సత్తెమే... రాంపురం దొరలు శానా మంచోల్లు... శానా ఏళ్ల క్రిందటొకసారి ఇలాగే జరిగింది' అని సాంబయ్యి అనడంతో సాంబయ్యి పాత కదేధో సెబుతాడని అందరూ అనుకొన్నారు.

'ఏటి జరిగిందేటి సెబుదూ' ఆడోళ్ళలోంచి లచ్చి అడిగింది. ఎలాగూ రాంపురం వరకు నడవాలి కదా... కధవింటూ నడిస్తే శ్రమ తెలియదని మిగతా వాళ్ళుకూడా 'సెప్పు... సెప్పు' అని సాంబయ్యిను తొందర చేసారు.

సాంబయ్యి మొదలెట్టాడు. 'అప్పుడు నాకు పాతికేళ్ళుంటాయ్. ఇలాగే జాతరకి గుంట్లమందరం తయారయినాం. రాంపురం అరకోసుదుంది. ఇంతలో వాన... అది వాన కాదు... కుండపోత వరసం అందరం పూర్తిగా తడిసిపోనాం. .. తెచ్చుకున్న బియ్యం... పప్పులు... కర్రలు అన్నీ తడిసిపోనాయ్... రెండు మూడు గంటలు... వొరసం కురుత్తానే వుంది. తరువాత వరసం తగ్గింది. సిన్న పిల్లలు... ఆడోల్లు ఆకలికి సుట్టుకొంతన్నారు.



ఏటి సేతుమురా దేముడా అనుకుంటుంతే రాంపురం దొర గుర్తుకొచ్చినాడు. నేను లచ్చుమయ్యి కల్పి రాంపురం దొర దగ్గరికి బయలెల్లినాం... మిగతా వోల్లనో సెట్టుకింద ఉంచబెట్టి.

అప్పుడు రేతిరి తొమ్మిదయ్యింతది. దొరింకా తొంగోనేదు. ఊరిలోవోల్లు కట్ట సుకాలు సెబుతుంటే యింతన్నాడు. ఇంతలో మేమెల్లాం. మాయిన యిమంతా సెప్పాం. దొర సాంతం విన్నాడు. మా పంటా బాగ్గెం... పండుగు... పబ్బం... అన్నీ అడిగి తెలుసుకున్నాడు. అన్నియివరంగా అడుగుతున్నాడు దొర... రేతిరి మించిపోతంది. యిక్కడ ఆడోల్లు పిల్లలు ఏటవుతున్నారోనని మాకు బితుకు అయినా పెద్దోడు మాట్లాడుతుంటే ఏటని తొందర సేత్తాం. అలాగే ఒక గంట గడిసిపోయింది. ఆగాడు సాంబయ్యి.

'అయితే తరవాత ఏటయ్యింది' గాబరాగా గుంపులోంచి యిద్దరు ముగ్గురడిగారు.

'ఇంక ఉండబట్టలేక నేనే అడిగేసాను. 'దొరా అక్కడ ఆడోల్లు పిల్లలు దిక్కులేని పచ్చుల్లా ఎలా గున్నారో... బియ్యమూ సామాన్లు తడిసిపోనాయ్ అందుకని మీ దగ్గరికొచ్చినాం... తమరు మాకు బేగి శలవిప్పిత్తే'

దొర నవ్వుతూ అన్నాడు. 'శలవిప్పిత్తే ఎల్లిపోయి ఏటి సేత్తార్రా?' అని.

మాటల్లోనే పిల్లా పీసూ అందరూ

వచ్చేసారక్కడికి. 'అరుగో మీ వాళ్ళు వచ్చేసినార్లు... అందరూ కలిసి తిండికి లేవండి' అని దొర అంటుంటే అవి సత్తెమో? కలో అరదం కాలేదు మాకు. మాతో మాట్లాడుతూనే మా వాళ్ళను తోడుకు రమ్మని దొర మనుషుల్ని పంపాడని... కనుసైగలతోనే వంట ఏర్పాట్లు సెయ్యించాడని తరువాత తెలుసుకొని తబ్బిబ్బయిపోనాం. అన్నం... పప్పు... శారు... రెండు కూరలు... అప్పడాలతో దొర మాకన్నం పెట్టించాడు... 'ఏరా అందరికీ ఆకలి తీరిందా?' అని దొర అడుగుతుంటే ఎదురుగా దేవుడే నిలుస్తున్నట్టనిపించి అందరమూ దొరకాలమీద పడ్డాం.

'ఇంతకీ ఆ దొర ఇప్పుడున్నాడంటావా?' ఆశగా అడిగాడు రాగాలుగాడు.

'శ... అంత పున్నెమా? యింతవరకు ఆ దొరెలాగుంటాడు. అప్పడికే ఆ దొరకు అరవై దెబ్బయి వుంటాయ్. ఆ దొర మనవలుండి వుంటారు. ఎవులయితేనేం... వొంశం... సెరిత్ర మారిపోద్దా... అని సాంబయ్య అనేసరికి... అందరిలో ఉత్సాహం తొంగిచూసింది. ముఖ్యంగా ఆడవాళ్ళలో... 'అదుగో... దీపాలు కనిపిత్తన్నాయ్' అదే రాంపురం' ఉత్సాహంగా అన్నారు.

ఆడవాళ్ళకు పిల్లలకు సాయంగా ఓ నలుగురు మగాళ్ళను ఉంచి సాంబయ్యతోపాటు మరో ఇద్దరు రాంపురం బయల్దేరారు దొర దగ్గరికి సాయం కోసం.

సాంబయ్యా వాళ్ళు వెళ్ళే సరికి ఊళ్ళో వాళ్ళతో పిచ్చాపాటి మాట్లాడుతున్నాడు దొర. దొరతో తమ సోదంతా చెప్పుకున్నారు సాంబయ్య బృందం.

అంతా విని 'ఏ వూర్రా మీది?' అడిగాడు దొర.

'దోసపాలెం దొరా' వినయంగా చేతులు కట్టుకుని చెప్పాడు సాంబయ్య.

'దోసపాలెమా?' ప్రక్కనున్న వాడ్ని పిలిచి ఏదో అడిగాడు దొర వాడో చెప్పాడు... వాడు చెబుతూనే వున్నాడు. దొర వింటూన్నాడు తలూపుతున్నాడు. చాలా సేపు గడిచిపోయింది.

దొరల తీరే అంత... దొర మనసులే అంత. తమని మాటల్లో ఉంచే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తారు. తాతల పద్ధతిలోనే ఈ దొరకూడా వున్నాడు. తమ ఆకలి తీరుస్తాడు... అని సాంబయ్య బృందంలో ఆశ కదిలి ఉత్సాహం పుట్టింది.

'దొరా... అక్కడ ఆడోళ్ళు... పిల్లలూ... తొందరగా మాకేదైనా ఏర్పాటు' అని సాంబయ్య అంటుంటే.

'చేస్తాన్రా... అందరికీ ఏర్పాటు చేస్తాను. దొంగ ముండా కొడుకుల్లారా... కూటికి గతిలేని ఎదవల్లారా... మొన్నటి ఎలక్షన్లో నాకు కాదని మీ కులపోడని ఆ సత్తిగాడికి ఓట్లేస్తార్రా? నా పరువు తీసారు కదరా... ఏ ముఖం పెట్టుకొని వచ్చార్రా ఇక్కడికి? కళ్ళల్లో చింత నిప్పలు కురిపిస్తూ దొర తిడుతుంటే 'సంవత్సరం కిందట ఎలక్షన్లో ఓటెవరికేసామో మర్చిపోయిన సాంబయ్య బృందం తెల్లమొహాలు వేసి చూస్తుంటే'.

'వడ్డించండ్రా ఎదవలకి- బాగా వడ్డించండి' అని దొరగారు ఆర్డరు వేశారు.

అంతే దున్నపోతుల్లాంటి నలుగురు మనుషులు... పశువుల్లా మీద పడి బాదుతుంటే బతికుంటే బలుసాకైనా తిని బతకొచ్చని ప్రాణాలరచేతుల్లో పెట్టుకుని పరుగులెత్తారు సాంబయ్య వాళ్ళు. దెబ్బలతో వళ్ళంతా నొప్పులు- పరుగెత్తడంలో అక్కడక్కడ రాసుకుపోయి పెచ్చులూడి రక్తాలు కారుతుంటే ఆయాసపడుతూ తమ వాళ్ళను చేరుకున్న వాళ్ళకి అక్కడి దృశ్యం మరీ బేజారెత్తించింది. ఆడవాళ్ళు పిల్లలు అనే కనికరమైనా లేకుండా ఆడవాళ్ళను పిల్లలునూ కూడా హింసించి వెళ్ళిపోయారు దొరగారి మనుషులు.

వాళ్ళ రోదనలు... అరణ్య రోదనలై దయనీయంగా వున్నాయ్.

'రోజులు మారిపోయాయ్. దేవుల్లాంటి మనసులు సచ్చిపోయి దెయ్యాల్లాంటి మనుసులు పుట్టుకొస్తున్నారు.'

అడిగిందే తడవుగా ఆదరించి అన్నం పెట్టిన ఆనాటి దొరగారి మనసుతో... అవసరానికి కుళ్ళు రాజకీయాన్ని ముడిపెట్టి పగతీర్చుకొన్న ఈనాటి దొర మనసును బేరీజు వేసుకుంటూ నీర్సంగా నిట్టూర్చాడు సాంబయ్య. ◆




సొంతం చేసుకోండి 'జనప్రియ' ఫ్లాట్లు
సద్వినియోగం చేసుకోండి పర్వదినాల్లో ఈ తగ్గింపు రేట్లు
'దసరా - దీపావళి' పండుగల
శుభాకాంక్షలతో

గత పదకొండేళ్ళుగా మీకు **అందుబాటు ధరలో అందమైన ఫ్లాట్లను నిర్మించి ఇస్తున్న ఇంజనీర్స్ సిండికేట్** ఈ పండుగ దినాల్లో మీకో ప్రత్యేక సదుపాయాన్ని సమకూరుస్తున్నది.ఈ అక్టోబరు 31 లోగా మీరు కేవలం రూ.**10,000** చెల్లించి బుక్ చేసుకొనే **'జనప్రియ'** నిర్మాణాల్లో పరిమిత ఫ్లాట్లు కొన్నింటిపై రాయితి కల్పిస్తున్నది. మిమ్మల్ని అద్దింటి కష్టాలనుండి విముక్తి చేసి సొంతింటి యజమానులను చేయాలనే సంకల్పంతో కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తూ మీ ఆర్థిక వనరుల కనుగుణంగా నిర్మాణాలను చేపడుతున్న మీ **ఇంజనీర్స్ సిండికేట్ మధ్యతరగతి** ఉద్యోగస్తులుగా మీరు ఒనగూర్చుకోగలిగే కొద్దిపాటి మొత్తాలకి తన సూచనలు జోడించి నెలనెలా మీరు అద్దె రూపంలో చెల్లించే దాదాపు మొత్తాన్ని హౌసింగ్ లోన్‌కి ఇన్‌స్టాల్‌మెంట్స్ రూపేణా మళ్లిస్తే చాలు **సొంతింటి** వారు కావచ్చన్న సూత్రాన్ని ఆచరణ రూపంలో చూపిస్తున్నది. ఈ పండుగల సందర్భంగా మీరు బోనస్ తదితర రూపేణా పొందే అదనపు ఆదాయాన్ని **ఇంజనీర్స్ సిండికేట్** ఫ్లాట్ కొనడానికి వెచ్చించి ఆ ఆదాయాన్ని తరగని స్థిరాస్తిగా స్థిరపరుచుకోమంటుంది మీ **ఇంజనీర్స్ సిండికేట్** - ఈ పర్వదినాల్లో మీరు తీసుకొనే నిర్ణయమే వచ్చే సంవత్సరంకల్లా మిమ్మల్ని **సొంతింటి** వారిని చేసిపెడుతుంది. మీ ఆనందంతోపాటు మతాబుల కాంతులుకూడా మీ **సొంతింటిలోనే** విరాజిల్లుతాయి. ఇక **శుభస్య శీఘ్రం** అన్నట్లు మేం నిర్మాణాలు చేపట్టిన ఈ క్రింది ప్రాంతాల్లో మీకు నచ్చిన చోట మెచ్చిన ఫ్లాట్ నేడే బుక్ చేసుకోండి,

| | |
|---|---|
| **JANAPRIYA Quarters** Mohannagar,Near Dilsukhnagar | 350 Flats |
| **JANAPRIYATOWNSHIP** (Near Nacharam) HYDERABAD | 550 Flats |
| **JANAPRIYA SHELTERS** Alwal,Secunderabad | 300 Flats |
| **JANAPRIYA TOWNSHIP** BANGALORE | 900 Flats |
| **JANAPRIYA COLONY** Yellareddyguda,Kapra | 1800 FlatHouses |
| **JANAPRIYA APARTMENTS EXTN.** Miyapur | 150 Flats |

మలక్ పేట్,మిధాని,అశోక్ నగర్, బేగంపేట్‌లలో కూడా నిర్మాణాలు సాగుతున్నాయి.



సదా మీ సేవలో
కె.రవీందర్ రెడ్డి
B.Tech (Civil) M.I.E.,M.I.G.S
Managing Director

ENGINEERS WHO KNOW HOUSING BETTER
ENGINEERS SYNDICATE (INDIA) Pvt. Ltd.

(Promoted by Janapriya Engineers Syndicate)
**Corporate Office: Janapriya House,**
3-6-115 / A, St.Mary's College Road, **Himayatnagar,**
☎ : (040) 230202 , 230909 Fax : 0091- 040- 597515
**Admn. Office:** 468,VIII Main,XIIICross,Wilson Garden,
**Bangalore** ☎ : (080) 2271381,2210618
**Branch Offices :**
Janapriya Towers ,Huda Complex, Saroornagar, ☎ 879964
Janapriya Apartments ,Miyapur,☎ 3045544
Janapriya Township, Nacharam,☎ 854141

CITIZEN ADS.

*Team of Engineers - Dream Of Masses*